ప్రభాతవార్త
# కడప-అన్నమయ్య
తెలుగు వారి దినపత్రిక
# వార్త
ఆదివారం 12 జూలై 2026

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జిగా సూర్యనారాయణరెడ్డి

### అధికారికంగా ఉత్తర్వులు వెల్లడి



**బద్వేల్ అర్బన్, జూలై 11, ప్రభాతవార్త.**

బద్వేలు నియోజకవర్గ టీడిపి ఇన్చార్జిగా మందూరు సూర్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు వల్లా శ్రీనివాసరావు అధికారికంగా నియామక పత్రాలు అందజేశారు గత కొన్ని రోజులుగా ఆయన డిసీసీ బ్యాంక్ ఛైర్మన్ హోదాలో పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ సేవలందిస్తూ పార్టీ పటిష్టతకు తనవంతు సేవలందించారు అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం తెలియ గానే సూర్యనారాయణరెడ్డి వర్గీయులు పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో పటాసులు పేలుస్తూ తమ సంతోషం వ్యక్తం చేస్తూ జై టీడీపీ, జై సూర్యనారాయణరెడ్డి అంటూ నినాదాలు చేశార తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి, ఇతర నాయకులు ప్రతి ఒక్కరికీ సూర్యనారాయణ రెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం:ఇద్దరు అరెస్ట్



**రామాపురం జూలై 11 ప్రభాతవార్త**

మండలంలోని గడికోట బీట్ తడకోన అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించి 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఇద్దర్నీ అరెస్టు చేసినట్లు రాయచోటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మదన్మోహన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం అన్నమయ్య డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు సూచనలతో రాయచోటి ఎఫ్ఆర్ఓ మదన్మోహన్ పర్యవేక్షణలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్, బీట్ ఆఫీసర్ రెడ్డప్ప, బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్ వెంకటేష్ ఎల్లయ్య దేవరాజు మల్లికార్జున జయరామ గురయ్యా రమణ రెడ్డయ్య నరసింహా సుబ్బారెడ్డి లు కలిసి కూంబింగ్ నిర్వహించగా ఇద్దరు ఎర్రచందనం దొంగలు వారి వద్ద నుండి సుమారు రెండు లక్షల విలువ చేసే 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ముద్దాయిలైన తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన హరిమూర్తి, తిరువన్నామలై జిల్లాకు చెందిన సెట్టులను అరెస్టు చేసి తిరుపతి కోర్టు ఎదుట హాజరపరిచినట్లు ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి జులై 11 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ: ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి రాయచోటి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి, ఇతర నియోజకవర్గాల మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను పరిష్కరిస్తున్నానని ఆయన తెలిపారు. మంత్రి దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్కరి వినతులను మంత్రి ఓర్పుతో ఆలకించి, సమస్యల స్వభావాన్ని తెలుసుకుని సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



#### ఛాంపియన్‌షిప్-2026" బ్రోచర్‌ను

#### ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 బ్రోచర్‌ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యా లయంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ: గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మెగా క్రీడా పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు చెందిన అర్హులైన యువత, విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.అండర్17, అండర్23 బాలురు, బాలికల విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాల్లో నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో పోటీల నిర్వహణకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.యువత క్రీడలను కెరీర్‌గా మలుచుకునేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, ప్రతి ప్రతిభావంతుడికి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, శారీరక విద్య ఉపాధ్యాయులు (శినిగిలు), శీబినీ ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.




### లోక్‌అదాలత్ కేసుల పరిష్కారంలో

# రాష్ట్రంలోనే కడప జిల్లా ఫస్ట్

**జిల్లాలో అత్యధికంగా 94972 కేసుల పరిష్కారం**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని వెల్లడి**



**రాజంపేట, జూలై11 ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలతో కేసుల పరిష్కారంలో మరోసారి కడప జిల్లా రాష్ట్రంలోని ప్రధమ స్థానంలో నిలిచింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని నేతృత్వంలో అన్ని కోర్టుల న్యాయమూర్తులతో సమన్వయం, కేసుల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో సంప్రదింపులు, సమిష్టి కృషి ఫలితంగా జిల్లాకు మరోసారి ప్రథమ స్థానం దక్కింది. శనివారం జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో అత్యధికంగా 94972 కేసుల పరిష్కారం జరిగింది.జిల్లా వ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు చేశారు. కడపలో 8, ప్రొద్దుటూరులో 5, రాజంపేటలో 3, రాయచోటి 3, బద్వేల్ 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు , రైల్వే కోడూరు లో ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేశారు.జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు, లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షి దారులు, వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి కేసులను పరిష్కరించుకొన్నారు.జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందుకు న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, వైద్య అధికారులకు, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, పత్రికా సిబ్బందికి, రవాణాశాఖ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పిడీసీఎల్ అధికారులకు, ఆల్ ఇండియాకి, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు వివిధ మిగతా శాఖల అందరికీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని, , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వియత్నంలో ఘోర బోటు ప్రమాదం

**కడప మొబైల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్ మృతి**

**శ్రీధర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం**

**కుటుంబాన్ని పరామర్శించిన కడప ఆర్డిఓ మురళి**

**మృతదేహం రప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు**



శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కడప ఆర్డీవో మురళి



బోటులో బయలుదేరే ముందు ముడియం శ్రీధర్

**రాజంపేట, జూలై11 ప్రభాతవార్త :**

సముద్రంలో వియత్నంలోని హలాంగ్ బేలో బోటు ప్రమాదానికి గురవడంతో మరణించిన కడపకు చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్ ముడియం శ్రీధర్ కుటుంబాన్ని ఆదుకుంటామని కడప ఆర్డీవో మురళి తెలిపారు. వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో కడపకు చెందిన ముడియం శ్రీధర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు కడప ఆర్డీవో మురళి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ ఘటన పట్ల జిల్లా యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందని ఆర్డీవో తెలిపారు. శ్రీధర్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని, మృతుడు శ్రీధర్ వాణిజ్య భాగస్వామ్య కంపెనీ యాజమాన్య ప్రతినిధితో కూడా మాట్లాడి సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి, న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### అంజన్న దర్శనానికి

## పోటెత్తిన భక్తులు

ప్రత్యేక ప్రార్థనలు, పుణ్య స్నానాలు

శ్రావణమాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**వేంపల్లె:జూలై 11 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజామున నుంచే గండిక్షేత్రానికి చేరుకున్న భక్తులు పాపాగ్నినదిలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకుడు కేసరి స్వామి ఆధ్వర్యంలో స్వామికి విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆగస్టు నెలలో జరిగే శ్రావణమాస ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారని, వీరికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి విశ్వనాథ్ రెడ్డి వెల్లడించారు. నిత్యాన్నదాన పథకం ద్వారా భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు పాలక మండలి చైర్మన్ వెంకటస్వామి వివరించారు.

### పల్లకీ సేవలో భక్తులకు

# దర్శనమిచ్చిన శ్రీవారు

గోవిందా, గోవిందా అంటూ గోవింద నామస్మరణలతో

మారుమోగిన కాలనీ వాసులు

వార్త 4వ పేజీలో



## నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ కు యత్నించిన ఒకరు అరెస్ట్

**మదనపల్లె క్రైమ్, జూలై 11 ప్రభాతవార్త.**

మదనపల్లెలో రూ.50 కోట్ల విలువైన భూమిని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వన్‌టౌన్ సి ఐ రాజారెడ్డి తెలిపారు. సి ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బండమీదకమ్మపల్లి గ్రామంలోని 25 సెంట్ల భూమికి సంబంధించి బాల సరస్వతమ్మ, వెంగళ ఉమానరేష్, బాల గణేష్‌లు సమర్పించిన దస్తావేజులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నకిలీవని సబ్ రిజిస్ట్రార్ ఎం. గురుస్వామి రికార్డుల పరిశీలనలో గుర్తించి నిరాకరించారు. దీంతో నిందితులు సబ్ రిజిస్ట్రార్‌ను బెదిరించడమే కాకుండా, ఆయనపై కలెక్టర్‌కు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ మానసిక ఆందోళనకు గురిచేయటం తో, సబ్ రిజిస్టర్ ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుల్లో వెంగళ ఉమానరేష్‌ను అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరి కోసం గాలిస్తున్నారు.


## అధైర్య పడకండి..అండగా నేను ఉన్నా

**న్యాయ పోరాటంతో అన్యాయాన్ని ఎదుర్కొందాం**

**మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పుకోవచ్చు**

**మరికొన్ని రోజుల్లో వచ్చేది మన ప్రభుత్వమే**

**ప్రజాదర్బార్ లో వైఎస్ అవినాష్ రెడ్డి**



**పులివెందుల, జూలై 11 ,ప్రభాత వార్త:**

అధైర్య పడకండి మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాననీ , ఏ అన్యాయం జరిగిన న్యాయ పోరాటంతో ఎదుర్కొందాం అని మీకు సమస్య అంటే మీ సమస్య ముందు నేను ఉంటానని ,మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పాలనీ మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వం అని ప్రజా దర్బార్ లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తన స్వగృహం వద్ద ప్రజా దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు మీ కోసం పోరాటం చేసేదానికి సిద్ధంగా ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ప్రజల్లోనే తిరుగుతూ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తామని తెలిపారు.అనంతరం ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించా రు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని నియోజవర్గంలోనీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో భారీగా గుట్కా, కూల్‌లిప్స్ పట్టివేత

### అప్పారావు తోటలో గోడౌన్లపై పోలీసుల దాడులు




**మదనపల్లెక్రైం, జూలై 11 ప్రభాతవార్త.**

మదనపల్లెలో పోలీసులు భారీగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలోని అప్పారావు తోటలో ఉన్న పలు గోడౌన్లపై శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కూల్ లిప్స్, గుట్కా, పాన్ పరాగ్, ఖైని తదితర మత్తు ఇచ్చే ప్యాకెట్లు పెద్ద ఎత్తున గుర్తించారు. వాటన్నింటినీ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిషేధిత గుట్కా, పాన్ పరాగ్ నిల్వలు, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడులకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## పుట్టా పోలమ్మకు ప్రముఖుల ఘన నివాళి..

### ఎమ్మెల్యే పుట్టా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి".



వార్త 4వ పేజీలో

## జాతీయ లోక్ అదాలత్ లో 1327 కేసులు పరిష్కారం




**పీలేరు జూలై 11 ప్రభాతవార్త:**

పీలేరు కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. వివిధ రకాల సివిల్, క్రిమినల్, బ్యాంకు, మోటార్ ప్రమాద పరిహారం, చెక్ బౌన్స్ తదితర కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించారు. మొత్తం 1,327 కేసులను పరిష్కరించి, రూ.1,00,48,268 రికవరీ చేసినట్లు న్యాయాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకుని పరస్పర అవగాహనతో వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్, సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద్ద ఖాసీం, జూనియర్ సివిల్ జడ్జి జియాఉద్దీన్ షేక్, స్పెషల్ కోర్టు జడ్జి కె. శారద, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, న్యాయవాదులు కె.సి.ఎస్. రెడ్డి, కె. సుధాకర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, చాంద్ బాష, రాజేంద్ర బాబు, మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

### రైతులకు అవసరమైన మేరకు నిల్వ.. జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులకు అవసరమైన మేరకు సంవృద్ధిగా యూరియా నిల్వ ఉందని జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. శనివారం మదనపల్లె కలెక్టరేట్ హాలులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గతనెల 8నుంచి ఏపి ఈఎల్ఏఎంఎస్ 2.0 యాప్ ద్వారా జిల్లాలో యూరియా, డిఏపి పంపిణీ జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థ ఈ-క్రాప్ ద్వారా నమోదైన పంట వివరాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రీయ సిఫారసుల ఆధారంగా రైతులకు అవసరమైన ఎరువులను కేటాయిస్తుందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు అవసరమైన ఎరువుల ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 16,056 మంది రైతులకు 1,389.24 మెట్రిక్ టన్నుల యూరియా, 175.60 మెట్రిక్ టన్నుల డిఏపి పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా డిఏపి కావాల్సిన రైతులు ముందుగా ఈక్రాప్లో నమోదు అయి ఉండాలన్నారు. రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రంను సంప్రదించి యాప్స్ గురించి ధృవీకరణ పూర్తిచేసుకోవచ్చునన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉన్న మండలాల్లో ఈ క్రాప్ నమోదు చేసి విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని యూరియా, డిఏపి పరిణామం నిర్ణయిస్తామని తెలిపారు. పంటమార్పిడి లేదా మ్యాపింగ్ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదురైతే రైతులు తమ పరిధిలోని ఆర్ఎస్కెలను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ మాట్లాడుతూ జిల్లాలో రాబోయే రెండు నెలలకు సరిపడే యూరియా, డిఏపి ఎరువులు సిద్దంగా ఉన్నాయన్నారు. రైతులు ఎవరూ యూరియా డిఏపి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి అపోహాలకు గురికాకుండా అధికారిక వ్యవస్థ ద్వారా ఎరువులు పొందాలన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



బద్వేలు అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ శివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమ స్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లల మధ్య తగినంత విరామం పాటించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబ నిర్మాణానికి కుటుంబ నియంత్రణ ఎంతో అవసరమని తెలిపారు. కుటుంబ నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులైన కండోమ్, ఛాయా, మాలాఎన్, అంతరా ఇంజెక్షన్, ఈసీ పిల్, పీపీఐయూసీడీ (కాపర్టీ) వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చిన్న కుటుంబం వల్ల కుటుంబ ఆర్థిక స్థితి, తల్లిపిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించవచ్చని వివరించారు. జనాభా నియంత్రణకు చట్టాలు మాత్రమే కాకుండా కుటుంబ నియంత్రణ, మహిళల ఆరోగ్యం, బాధ్యతాయుతమైన తల్లిదండ్రత్వంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నారై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీగా చెంచు వేణుగోపాల్ రెడ్డి నియామకం



గాలివీడు, జూలై 11, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఎన్నారై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యవర్గాన్ని ప్రకటిస్తూఅన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాంచెరువు గ్రామానికి చెందిన చెంచు వేణుగోపాల్ రెడ్డిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించింది. చెంచు వేణుగోపాల్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా ఎన్నారై తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడం, విదేశాల్లోని తెలుగు ప్రజలను పార్టీతో అనుసంధానం చేయడంలో చిరుగైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా చెంచు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నేను చేస్తున్న సేవను గుర్తించి ఎన్నారై టిడిపి జాతీయ కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిన మా పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అన్నకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. పార్టీ నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత అంకితభావంతో పని చేస్తాను. 2029 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి నా వంతు కృషిని శక్తి వంచన లేకుండా కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకి అవకాశం కల్పించిన పార్టీ అధినాయకత్వానికి త్వరగా ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ అన్నగా నిలిచిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ మేనేజర్గా వరప్రసాద్



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

మదనపల్లె సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటికి మేనేజర్గా వరప్రసాద్ నియామకం అయ్యారు. గతంలో ఇక్కడ మేనేజర్గా పనిచేస్తున్న మనోహర్ మదనపల్లె అర్బన్ డెవలప్మెంటు అథారిటి(ఉడా)కి సెక్రటరీగా బదిలీ అయ్యారు. దీంతో తాడిపత్రిలో మేనేజర్గా ఉన్న వరప్రసాద్ను మదనపల్లెకి బదిలీ చేశారు. రెండు రోజుల క్రితం ఆయన మేనేజర్గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటి పరిపాలన విభాగాలకు సంబంధించి సక్రమమైన చర్యలు తీసుకొంటామన్నారు.

# తొట్టిగారిపల్లిలో ప్రపంచం జనాభా దినోత్సవం



బద్వేలు, జులై 11, ప్రభాతవార్త :

బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, శనివారం మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ శివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో "జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా" ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కూమర్ మాట్లాడుతూ జనాభా పెరగడము వల్ల వచ్చే పరిణామాల గురించి అవగాహన కల్పించడం,పిల్లల మధ్య ఎడమ పాడిద్దాం ఆరోగ్యవంతమైన సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం",సరైన సమయంలో గర్భం ధరించడం బిడ్డకు బిడ్డకు మధ్య అంతరాయం ఉండడం మంచిదని చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా భవిష్యత్ తరాల కోసం మనమందరం పాటుపడాలని చెప్పడం జరిదినది. అలాగే బిడ్డ బిడ్డ కు ఏడం కొరకు తాత్కాలిక పద్ధతులు అయిన కండోమ్, ఛాయా, మాలా ఎన్, అ్నతరం, ఈసిపిల్, పిపిఐయు సీ డి /కాపర్ టీ ఉపయోగించమని చెప్పడం జరిగినది.జనాభా నియంత్రణ అనేది ప్రతి కుటుంబం ఆరోగ్యానికి, ముఖ్యంగా మహిళల శ్రేయస్సుకు చాలా అవసరమును పేర్కొన్నారు,గ్రామీణ ప్రాంతంలో చిన్న కుటుంబం వలన కలిగే ఆర్థిక ఆరోగ్య ప్రయోజనాలపై ఇంకా విస్తరితంగా అవగాహన పెరగాలన్న తల్లి పిల్లలు ఆరోగ్యం బాగుండాలని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కుటుంబా నియంత్రణ పద్ధతు పై అవగాహన ముఖ్యమని దేశానికి భారం కాకూడదు అంటే కేవలం చట్టాలు మాత్రమే సరిపోవు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో కుటుంబంపై స్త్రీల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరికి సరి అయిన అవగాహన కల్పించాలని అప్పుడే దేశ సంపద జనాభా సమంగా ఉంది సమాజం అభివృద్ధి పథంలో నడు స్తుంది పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివర్ధన్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపెర్వైసోర్ సులోచి హెల్త్ అసిస్టెంట్ వి.జనార్ధన్ రావు ఏఎన్యంలు, ఆశలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లు రెండు రోజుల్లో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ చేయించకపోతే ఓటు హక్కు కోల్పోతారు



రామాపురం, జూలై 11, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్కు కేవలం రెండు రోజులు మాత్రమేనని ఈ రెండు రోజుల్లో ఓటర్లు ఎన్యూమరేషన్ పారాలు సమర్పించకపోతే తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో జాషువాలు అన్నారు. శనివారం వారు చిట్లూరు గ్రామంలో జరుగుతున్న సర్ ఎన్యూమరేషన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు ప్రతి ఒక్కరూ సార్ ఎన్యూమరేషన్కు పారాలను పూర్తి చేసి ఆయా బిఎల్వోలకు రెండు రోజుల్లో ఇవ్వాలని ఇవ్వని ఎడల తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు.

## ఆర్టీసి కార్మికుల పక్షాన రాజీలేని పోరాటం

### వన్, టూ డిపోల గౌరవ అధ్యక్షులు నాగూర్వలి



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

ఆర్టీసి కార్మికుల పక్షాన ఎంప్లాయిస్ యూనియన్ రాజీలేని పోరాటాలు చేస్తోందని వన్, టూ డిపోల ఈయూ గౌరవ అధ్యక్షులు నాగూర్వల్లి తెలిపారు. శనివారం మదనపల్లెలో ఘనంగా యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన గౌరవ అధ్యక్షులు నాగూర్వలి జెండావిష్కరణ చేసి కేక్కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ 75వ వసంతంలోకి అడుగుపెట్టడం శుభపరిణామం అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ సాధించిన విజయాలు అపారం అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం మంత్రి రామ్ప్రసాద్రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఇండ్లస్థలాలు కేటాయించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ ఛైర్మెన్ పివి.బయ్యారెడ్డి, సెక్రటరీలు శారద, కెఎల్.దేవి, ఎస్కె.రెడ్డి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సిటిఎం రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

### బివైఎస్ నాయకులు పునిత్ డిమాండ్



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రధానంగా ఉన్న సిటిఎం రోడ్డులో వాణిజ్య సముదాయల పార్కింగ్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్కుమార్ డిమాండ్ చేశారు. శనివారం బివైఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిటిఎంరోడ్డులో ఉన్న అన్ని షాపింగ్మాల్స్, కాంప్లెక్స్లు తమ సెల్లార్లో పార్కింగ్ నిలిపివేసి అక్కడ కూడా దుకాణాలు, గోడౌన్లను ఏర్పాటు చేసుకొన్నారన్నారు. దీని వల్ల మాల్కు వచ్చే వాహనాలన్నీ రోడ్లుపక్కనే పార్కింగ్ చేయాల్సి వస్తోందన్నారు. దీంతో సిటిఎం రోడ్డు ట్రాఫిక్ జామ్ అయి పాదచారకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంబులెన్స్ల సైతం ట్రాఫిక్లో ఇరుక్కొంటున్నాయన్నారు. పార్కింగ్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గతంలో కూడా మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు నోటీసులు ఇచ్చారే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టలేదన్నారు.

## విద్యుత్ షాక్తో యువకుడు మృతి



వేంపల్లె, జూలై 11, ప్రభాత వార్త:

వేంపల్లెలోని కడప రోడ్డులోని వెల్డింగ్ షాపులో షేక్. సర్దార్ (30)అనే యువకుడు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే వేంపల్లెలోని బిడ్డాల మిట్ట ప్రాంతంలోని కాలేజీ రోడ్డులో నివాసం ఉంటున్న నిరు పేద కుటుంబానికి చెందిన షేక్ సర్దార్ అనే యువకుడు కుటుంబాన్ని పోషించుకొనేందుకు వెల్డింగ్ పని చేస్తున్నాడు. రోజు లాగే శనివారం కూలి పని కోసం వెల్డింగ్ పనికి సర్దార్ వెళ్లడం జరిగింది. అయితే ప్రమాదవశాత్తు సర్దార్ కు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయాడు.ఈ విషయాన్ని అ ప్రాంతం వారు చూసి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య పీరున్నీ తో పాటు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ పాప ఉంది. సర్దార్ విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భార్య పీరున్నీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి

### వేంపల్లె సీఐ టి.నరసింహులు



వేంపల్లె, జూలై 11 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు సూచించారు. శనివారం పలు ప్రాంతాల్లో రోడ్డు బద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారుడు ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో హెల్మెట్, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహాయ పడాలని వెల్లడించారు. అలాగే అతి వేగం ప్రమాదకరమని రోడ్డు బద్రత నియమాల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు, జరిమానా తప్పవని హెచ్చరించారు.

## గవర్నర్ కోటాలో బలిజలకు ఎంఎల్సి పదవి ఇవ్వాలి

### బలిజసంఘం నాయకులు డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ పదవిని బలిజ సామాజిక వర్గానికి కేటాయించాలని మదనపల్లె నియోజకవర్గంలోని బలిజ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గం రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో, ప్రజాజీవితంలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికి రాజకీయంగా ఆశించిన స్థాయిలో అవకాశాలు లభించడం లేదన్నారు. రాయలసీమలో బలిజ వర్గానికి ఎమ్మెల్సీ వంటి కీలక పదవుల్లో ప్రాతినిథ్యం దక్కకపోవడం భాదాకరమన్నారు. గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానానైనా బలిజ సామాజిక వర్గానికి కేటాయించడం ద్వారా ఆ వర్గానికి న్యాయం చేయడంతో పాటు సామాజిక సమతుల్యత కూడా సాధ్యం అవుతుందన్నారు. ఈసమావేశంలో సివిల్సప్లై డైరెక్టర్ వైస్.మునిరత్నం, రాష్ట్ర కాపునాడు వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయకుమార్, ఆర్ఆర్స్టేట్ మంజు, కాలవపల్లె క్రిష్ణమూర్తి, శెట్టి సీతారామ్బాబు, నరసయ్య, సుండుపల్లి రవి, టౌన్బ్యాంకు వైస్ఛైర్మెన్ భాస్కర్కుమార్, నవీన్రాయల్, బోర్వెల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మరచిపోయిన సెల్ఫోన్ను భక్తులకు అప్పగించిన సిబ్బంది



బ్రహ్మంగారిమఠం, జూలై 11, ప్రభాతవార్త:

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి లడ్డు ప్రసాదం విక్రయశాల వద్ద నంద్యాలకు చెందిన భక్తులు తమ సెల్ఫోన్ను మరిచిపోయారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సన్నె బోయిన గురు ప్రసాద్ సెల్ఫోన్ను గుర్తించి భద్రంగా భద్రపరిచారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు ఫోన్లో ఉన్న వివరాల ఆధారంగా భక్తులను సంప్రదించి, వారి గుర్తింపును నిర్ధారించిన తర్వాత సెల్ఫోన్ను వారికి తిరిగి అప్పగించారు.తమ విలువైన వస్తువును నిజాయితీగా భద్రపరిచి తిరిగి అందించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యాజమాన్యానికి నంద్యాలకు చెందిన భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సిబ్బంది చూపిన నిజాయితీ, సేవాభావాన్ని వారు అభినందించారు.

## పవన్పై చర్యలు లేవు.. ప్రశ్నించే రావన్పై దేశద్రోహం కేసులా?




వేంపల్లె, జూలై 11, ప్రభాతవార్త :

ప్రశ్ని రావన్పై నమోదైన దేశద్రోహం కేసులను వెంటనే రద్దు చేసి విడుదల చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. విజయవాడ ధర్నా చౌక్లో నిర్వహించిన నిరసనలో పార్టీ నాయకులు మాట్లాడుతూ, గతంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసినందుకే రావన్పై కేసులు నమోదు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.చట్టం అందరికీ సమానంగా అమలు కావాలని, ప్రశ్నించే హక్కును అణిచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ నేతి ఉమామహేశ్వర్ రావు, పర్వతనేని హరికృష్ణ, కొనితల హరినాథ్ బాబు, కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, వేంపల్లి ఆప్ నాయకులు ఎస్ఎండీ గౌస్, ఖదీర్, అల్లాబక్ష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఈఆర్ఓ



దువ్వూరు, జూలై 11, ప్రభాతవార్త:

సర్ ఓటర్ల జాబితా జరుగుతున్న తీరును వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద మైదుకూరు నియోజకవర్గం ఈఆర్ఓ జాన్ ఎల్విన్ శనివారం పరిశీలించారు. శని, ఆదివారాలు సెలవు దినం అయినప్పటికీ సరే జాబితాను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓలను ఉంచి ఎన్నికల సంఘం ఇచ్చిన ఫారాలను పూర్తి చేసి హోటల్ నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. పరిశీలనలో తహసిల్దార్ సునీత, మైదుకూరు తహసిల్దార్ నరేంద్ర, వీఆర్వోలు, డిప్యూటీ తాసిల్దార్ ఆదిలక్ష్మి, నాగస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో నేడే మెగా జాబ్ మేళా



బ్రహ్మంగారిమఠం, జూలై 11, ప్రభాత వార్త:

మండల కేంద్రం లో వున్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు ఆదివారం జరిగే మెగా జాబ్ మేళాను బ్రహ్మంగారిమఠం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప లోని కొప్పర్తి నందు నిర్మించిన ప్రముఖ డెక్సన్ కంపెనీ వారితో సంప్రదించి మా కళాశాలలో ఆదివారం మెగా జాబ్ మేల నిర్వహించి బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించి వారి నిరుద్యోగతను తొలగించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా మా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకుగాను 10వ తరగతి ఆ పైన విద్యా అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చునని ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఉద్యోగం పొందిన వారికి ఆకర్షణీయమైన జీతముతో ఉచిత భోజనం వసతి రవాణా సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం కంపెనీవారు కల్పిస్తారని కావున బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం పొందగలరని ఆయన తెలిపారు ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు వారి విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాలు అలాగే ఆధార కార్డు రెండు ఫోటోలు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ తీసుకుని రావాలని వారు తెలియజేశారు.

## ఎస్ఐఆర్ సర్వే వందశాతం పూర్తి చేయాలి

పీలేరు, జూలై 11 ప్రభాతవార్త:

ఈ నెల 14 లోపు ఎస్ఐఆర్ సర్వే వందశాతం పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణకిషోర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 2.36.532 మంది ఓటర్లు ఉండగా 2.36, 122 మందికి ఎన్యుమరేషన్ ఫారంలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డిజిటలైజేషన్ చేయడంలో 80 శాతం సాధించినట్లు తెలిపారు. ఈ నెల 14లోపు వందశాతం పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర, ఏఎస్వి రెడ్డెప్పనాయుడు, బీఎలో ల్వు పాల్గొన్నారు.

## మండల కూడలిలో వాహన తనిఖీ చేపట్టిన సీఐ



సుండుపల్లి ,జూలై 11,ప్రభాతవార్త :

మండల పరిధిలోని పలు వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా వెంట ఉంచుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ సురేష్ రెడ్డి సూచించారు.శనివారం మండలి కూడలి నందు నిర్వహించిన ప్రత్యేక వాహనాల తనిఖీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, సెల్ఫోన్లో మాట్లాడుకుంటూ వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు గురవుతారని అలాగే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.ఈ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**సర్టిఫికెట్ పోయినది**

మిద్దె పవన్ కళ్యాణ్ తండ్రి మిద్దె వెంకట సుబ్బయ్య ఇంటి నెం: 6/250/19/1G రెవెన్యూ కాలనీ ప్రొద్దుటూరు రోడ్,మైదుకూరు టౌన్, మైదుకూరు (మం) వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏపీ.,ఇంటి నుండి మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్తుండగా మార్గం మధ్యలో నా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది నెం: 1811330984 దొరికిన వారు ఈ సెల్ నెంబర్ కు తెలియజేయగలరు 9553867737.

**CHANGE OF NAME**

I, KATIKA REHANA PARVEEN, W/o. KATIKA MUHAMMAD ISHAQ, resident of D. No.14/9-1, Upstairs, Peddabesta Street, Kadapa City, YSR Kadapa Dist, A.P., My passport (No.K5531852) my husband name is mentioned as MOHAMMED ISHAQ KATIKA (Old Name) instead of KATIKA MUHAMMAD ISHAQ (New Name).

**శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానము, పాలతల గంగనపల్లె గ్రామము, పెండ్లిమర్రి మండలము, కడప జిల్లా.**

**బహిరంగ ప్రకటన**

శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానము, పాలతలకు సంబంధించి క్రింద తెలిపిన వాటికి ఒక సంవత్సరము కాలము పాటు అనగా తేది: 01.08.2026 నుండి 31.07.2027 వరకు సప్లై చేయుటకు సీల్డ్ కొటేషన్ కోరుట.

1. లడ్డు ప్రసాదము ముడిసరుకులు
2. అన్నదానము ముడిసరుకులు 3. పేపర్ ప్లేట్లు & గ్లాసులు
4. కార్యాలయము యొక్క స్టేషనరీ
5. ఎలక్ట్రికల్ సామాన్లు
6. శానిటేషన్ సామాన్లు మొదలగునవి సప్లయ్ చేయుట
7. ప్రింటింగ్, ప్లెక్సిలు, ఇన్విటేషన్లు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు, కార్డ్స్ ప్రింటింగు చేయుట.
8. ప్రధాన ఆలయము మరియు ఉపఆలయాలు మొత్తము 4 దేవస్థానములకు ప్రతిరోజు పూలు, పూల దండలు సప్లయ్ చేయుట. ఒక సంవత్సరము కాలము పాటు సప్లయ్ చేయుటకు సీల్డ్ కొటేషన్లు 5 దినముల తేది: 16.07.2026 లోపల సదరు దేవస్థానము కార్యనిర్వహణాధికారి కార్యాలయము, కడప నందు అందచేయవలెనని తెలుపడమైనది.

యస్.రాజారెడ్డి, ఆలయ ఛైర్మన్, సెల్: 998045774.

యం. క్రిష్ణ నాయక్, కార్యనిర్వహణాధికారి, సెల్: 9618655061.

**GOVERNMENT OF ANDHRA PRADESH**

Municipal Administration Department Badvel Municipality

| Sl No | e-Procurement Notice | Name of Grant | Number of works | Estimate Contract value (in Lakhs) |
|---|---|---|---|---|
| 1. | 22 to 24/2025-26/E1 | General Fund | 03 | 11.74 |
| | TOTAL | | 03 | 11.74 |

Bid document download start Date & time 10.07.2026 05.00 PM
Bid document download End Date & time 13.07.2026 05.00 PM
Bid submission closing Date & time 13.07.2026 05.30 PM

All rights are reserved to the commissioner to cancel or reject the tenders without assigning any reasons and there of

Contact: Further details can be seen @e-procurement market place at https://www.tender.apeprocurement. gov.in contact: Deputy Executive Engineer (8179611207), Commissioner (9959555838)

Commissioner,
Badvel Municipality.

# పంటల బీమా చేసుకోండి

దువ్వూరు, జూలై 11, ప్రభాతవార్త:
ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన పంటలైన వరి, కంది, జొన్న, మినుము, ఉల్లి మరియు పసుపు పంటలకు పంటల బీమా చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. పంటల వారీగా ఎకరాకు కట్టవలసిన ప్రీమియం వివరాలు (దిగుబడి ఆధారిత పంటల బీమా) వరికి 85 రూపాయలు, కంది పంటకి 36, జొన్నకు 38, మినుము 38, ఉల్లికి 91, పసుపుకు 182 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు చివరి తేదీ అని, మిగతా అన్ని పంటలకు జూలై 31 చివరి తేదీ అన్నారు. వాతావరణ ఆధారిత పంటల బీమా వేరుశెనగ 567, చీని/బత్తాయి 2023, అరటి 3061 జూలై 31న ఆఖరి తేదీ అన్నారు. కావున దువ్వూరు మండలంలోని ఖరీఫ్ పంట కాలంలో సాగుచేసిన పంటలకు గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట నమోదు ధృవీకరణ పత్రం పొంది బీమా చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం



ఖాజీపేట జులై 11,ప్రభాత వార్త
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఆరవ ఇళయరాణి, డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ గర్భధారణల మధ్య సరైన విరామం పాటించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కుటుంబ నియంత్రణ సేవలు, ఆధునిక గర్భనిరోధక పద్ధతులు, యుక్తవయసులో గర్భధారణ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు."సరైన ఎడం పాటిద్దాం... ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో జూలై 11 నుంచి 18 వరకు మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, గ్రామసభలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, సూపర్వైజర్లు కృష్ణప్రియ, శోభన్ బాబు, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఎన్జీవోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



ఖాజీపేట,జూలై 11 ప్రభాతవార్త
ఖాజీపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వంశీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఖాజీపేట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళల రక్షణ, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల హెల్ప్‌లైన్ 181, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. అలాగే వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు లేదా సైబర్ మోసాలకు గురైన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆత్మ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సమాజంలో మహిళల పట్ల గౌరవం, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థినులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం



సిద్ధవటం, జూన్ 11 ప్రభాతవార్త
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పి కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినిలచే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ జనాభా పెరగడం వల్ల కలిగే పరిణామాల గురించి అవగాహన ర్యాలీ కల్పించామని బిడ్డ బిడ్డకు మధ్య ఎడమ పాటించడం ద్వారా తల్లి శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా ఉంటుందని సరైన సమయంలో గర్భం ధరించడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలను దేశానికి అందిస్తే దేశ భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మురళి మోహన్, సిహెచ్ఓ, లక్ష్మీ ్మనరసమ్మ, సూపర్వైజర్లు, మోలాలి, శారదా దేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య అంగన్వాడి వర్కర్ సరోజ, ఆశా వర్కర్లు భారతి, ఓబులమ్మ కళావతి పద్మ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మ తల్లి తిరుణాల



లక్కిరెడ్డిపల్లి జూలై 11 ప్రభాతవార్త :
మండలంలోని మద్ది రేవుల పంచాయతీలోని వంకగడ్డ రాజు పల్లి లో ఉన్న మారెమ్మ తల్లి కి శనివారం 8వ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి మూడు రోజులు పాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు శనివారం అమ్మ వారికి చండీ హోమం కలశ పూజ అమ్మవారిని ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు నేడు అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కు బడులు చేర్చుకుంటారు ఈ కార్యక్రమానికి ఆలయ దాతలు ఎంపీపీ మద్దిలేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

# కుక్కల దాడిలో గొర్రె మృతి



చౌడేపల్లి, జూలై 11 ప్రభాతవార్త
కుక్కల దాడిలో గొర్రె మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధితర రైతు కథనం మేరకు...మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ నాగిరెడ్డిపల్లి ముని వెంకట్రమణారెడ్డికి గొర్రెల మంద వుంది. వాటిని మేతకోసం చౌడేపల్లి పెద్దచెరువులో తీసుకొచ్చారు. అక్కడ మేస్తుండగా కుక్కల గుంపు మందపై పడింది. ఈ దాడిలో గొర్రె మృతి చెందినట్లు రైతు వాపోయాడు. వ్యవసాయం జూదంలా మారుతున్న ప్రస్తుత సమయంలో గొర్రెల పెంపకంపై ఆధారపడితే కుక్కల దాడి అధికమైందని రైతులన్నారు. ఇటీవల కాలంలో పలు మార్లు కుక్కల దాడిలో గొర్రెలను పోగొట్టుకొని వేలాది రూపాయలు నష్టపోయామని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కుక్కల నుంచి రక్షించాలని వారు కోరుతున్నారు.

# బద్వేల్ టిడిపి ఇన్చార్జ్‌గా సూర్యనారాయణ రెడ్డి నియామకం

## సొల్లేటి వెంకటరమణ, చల్ల వేణుగోపాల్ రెడ్డి హర్షం



బద్వేల్ అర్బన్ జూలై 11 ప్రభాతవార్త :
బద్వేల్ నియోజకవర్గం లోని ప్రముఖ సీనియర్ కాంట్రాక్టర్ గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి అనేక సంవత్సరాలగా ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా వారికి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్గా నియమించడం జరిగింది, కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ గా ఉన్నటువంటి మంచూరు సూర్యనారాయణ రెడ్డి గడిచిన కొంతకాలం లోనే బద్వేల్ ప్రాంతంలో అనేక దేవాలయాలకు మరియు అనారోగ్యం మరియు ఇతర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారందరికీ అండగా ఉండి వారి కి అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు చేయడంలో వారు బద్వేల్ ప్రాంతంలో పలువురు ప్రజలు ఆదరభిమానాలు పొందారు,వారి సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ వారిని బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జిగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు ప్రకటించడం అభినందనీయమని ప్రముఖ ఆర్యవైశ్య ప్రముఖులు సొల్లేటి వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు, శనివారం బెంగళూరు నగరంలోని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ్నమచూరు సూర్యనారాయణ రెడ్డి కి బద్వేల్ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జిగా టిడిపి అధిష్టానం నుంచి ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా వారిని బెంగళూరులో చల్లా వేణుగోపాల్ రెడ్డి, సొల్లేటి వెంకటరమణ లు సూర్యనారాయణ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు, అనంతరం చల్ల వేణుగోపాల్ రెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు సొల్లేటి వెంకటరమణ లు మాట్లాడుతూ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కాంట్రాక్టర్ గా అనేక సంవత్సరాలుగా ఉంటూ అనేకమంది సబ్ కాంట్రాక్టర్ లను దగ్గరికి తీసి వారు ఉన్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు, అలాగే అట్లూరు మండలం మరియు బద్వేల్ నియోజకవర్గ స్థాయిలో ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటూ వారు అందించిన సేవలకు గుర్తింపగా నేడు బద్వేల్ నియోజకవర్గం ఇన్చార్జిగా టిడిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోష్ కరమన్నారు, భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో పదవులు అలంకరించాలని బద్వేల్ ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరాయంగా కృషి చేస్తూ ఉండాలని వారు ఆకాంక్షి ంచారు, అనంతరం వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

## విజేతలకు జాతీయ స్థాయిలో సత్తా చాటే అవకాశం.. పట్టణ సీఐ శ్రీరామ్



ముఖ్య అతిథి అర్బన్ శ్రీరామ్‌కి మెమెంటో ఇస్తున్న దృశ్యం

పులివెందుల, జూలై 11 , ప్రభాత వార్త :
పులివెందుల పట్టణంలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం శేఖర్ బాబు మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ ఇంటర్‌డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్- 2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ శ్రీరామ్ హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను చాటుకోవాలని పిలుపుని చ్చారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుందని తెలిపారు.ప్రస్తుతం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా ద్వారా విద్యా, ఉద్యోగ రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయని, గతంలో 2 శాతం మాత్రమే ఉన్న స్పోర్ట్స్ కోటా ను ప్రభుత్వం 3 శాతానికి పెంచిందని గుర్తుచేశారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన వంటి విలువలను అలవర్చుతాయ ని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి పరుశురాముడు, కడప జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) గౌస్ బాషా, ఎస్‌జీఎఫ్ కడప జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర పీఈటీ జనరల్ సెక్రటరీ విక్టర్, పీఈటీలు ప్రభాకర్, ఫ్రాన్సిస్, కడప జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి అనిల్, ఇంటర్‌డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ నిర్వాహకులు శౌరి కుమార్, మునిరాజు, వివిధ జిల్లాల కార్యదర్శులు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



ముద్దనూరు, జూలై 11 (ప్రభాతవార్త):
ముద్దనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిలోని బస్టాండ్ నుంచి జమ్మలమడుగు రైల్వే గేటు వరకు, ముద్దనూరు రైల్వే స్టేషన్ నుంచి ఎర్రగుంట్ల బైపాస్ రహదారి వరకు, తలారి స్ట్రీట్, పెద్దమ్మ గుడి పరిసరాలు, వెంకట్‌రెడ్డి కాలనీతో పాటు పట్టణంలోని మరికొన్ని వీధుల్లో కూడా వీధి దీపాలు చాలా రోజులుగా వెలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. పేరుకే మేజర్ పంచాయతీగా ఉన్నప్పటికీ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్, బైపాస్ రహదారి వంటి రద్దీ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారి చొరవ తీసుకుని వెంటనే వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక ప్రజలుహెచ్చరించారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నందలూరు జులై 11 ప్రభాత వార్త:
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లి ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న ఆంజనేయులు 45 ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానిక ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు, ఆంజనేయులు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య కుటుంబ కలహం చోటుచేసుకుంది. అనంతరం భార్య బయటకు వెళ్లిన సమయంలో ఆంజనేయులు ఇంట్లో ఉరివేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన భార్య ఆయన ఉరికి వేలాడుతూ కనిపించడంతో బంధువులకు, పోలీసులకు సమాచారం అందించింది.సమాచారం అందుకున్న ఎస్ఐ మల్లికార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**

మృతుడు ఆంజనేయులు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో స్థానిక ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, గ్రామస్థులు కలిసి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## సర్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి



రామసముద్రం జులై 11ప్రభాతవార్త
రామసముద్రం మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండలంలోని కేసీ పల్లె గ్రామ పంచాయతీలో సర్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, ఇప్పటివరకు మండలంలో పూర్తి అయిన ఓటర్ల సవరణ జాబితాను పరిశీలించారు. ,మండలంలో ఇప్పటి వరకు 83.12శాతం పూర్తి కాగా 14 వతేది లోపు వంద శాతం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు .సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఎజెంట్లు పూర్తి సమాచారం అందజేసి సర్ కు సహకరించాలని, జనగణన ఫారాల నింపే టప్పుడు ప్రజలలో గందరగోళాన్ని నివారించడానికి విస్తృత అవగాహన కల్పించాలనీ అధికారులకు సూచించారు. ఫారాల లోని మొదటి, రెండవ బాగాలను నింపేటప్పుడు చేసే సాధారణ తప్పులను నివారించడానికి బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు కృషి చేయాలన్నారు.సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్, ఎంపిడి లతీఫ్ ఖాన్, ఆర్ఐ వసీం, ఏ వో జాఫర్, వి ఆర్ ఓలు శ్రీరాములు, జగదీశ్, బి ఎల్ ఓ దేవిక, బి ఎల్ ఏ లు, కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి, బాబు స్వామి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# సత్యబండపై ప్రమాణాల జోరు




చౌడేపల్లి, జూలై 11 ప్రభాతవార్త
సత్య ప్రమాణాలకు పేరు గాంచిన రాజనాబండపై శనివారం ప్రమాణాల జోరు కొనసాగింది. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో కక్షిదారులు తరలి రావడంతో బండపై రద్దీ కనిపించింది. ప్రధానార్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి, క్షేత్ర పాలకుడు ప్రసన్న అంజనేయస్వాములకు విశేష పూజలు నిర్వహించారు. మదనపల్లి, పలమనేరు, ముళబాగల్, గాలివీడు, తదితర ప్రాంతాల నుంచి అనుమానితులు, సొమ్ము పోగొట్టుకొన్నవారు వచ్చారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకొని వెళ్ళారు. టిటిడి అధికారులు, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## అప్పుల బాధతో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జూలై 11 ప్రభాతవార్త.
వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేక ఓ మహిళ రైతు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కురబలకోట మండలంలోని అంగళ్ల పంచాయతీ కి చెందిన శంకర, భార్య లక్షి ్మ (50) లు ఊరికి సమీపంలో కౌలు భూముల్లో సాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం కోసం చేసినట్లు సమాచారం. అయితే పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులు తీర్చలేక పోయింది. దీంతో రుణ దాతల వత్తిళ్ల అధికం కావడంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉన్న నిద్ర మాత్రల మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి కి తరలించి వైద్యం చేస్తున్నారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని లారీ డ్రైవర్ దుర్మరణం



మదనపల్లెక్రైం, జూలై 11 ప్రభాతవార్త :
కురబలకోట మండలంలోని కంటేవారిపల్లె సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై ముదివేడు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపిన వివరాల ప్రకారం.. బి.కొత్తకోట పాశం వీధికి చెందిన నరసింహులు కుమారుడు రాజేంద్ర (37) మదనపల్లెలో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రోజూ మాదిరిగానే మదనపల్లెకు వచ్చి విధులు ముగించుకుని శుక్రవారం అర్ధరాత్రి బైకుపై తిరిగి ఇంటికి వెళుతుండగా, మార్గమధ్యంలోని కంటేవారిపల్లె సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య రమాదేవి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



బ్రహ్మంగారిమఠం, జూలై 11, ప్రభాతవార్త :
బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం లో జనాభా తక్కువగా ఉన్నందున,జనాభా పెరుగుదలకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటుందన్నారు.ఇందులో భాగంగా ఎవరైతే మూడవ బిడ్డ జన్మించినచో 30 వేలు, నాలుగో బిడ్డ జన్మించినచో 40 వేలు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన తెలిపారు. అందువల్ల జనాభా పెరుగుదలకు వైద్య సిబ్బంది గ్రామాలలో గ్రామస్తులకు అవగాహన కల్పించి జనాభా పెరుగుదలకు దోహదపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్,హెల్త్ అసిస్టెంట్లు మాధవ,వెంకటరెడ్డి, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లు వీర జోత్స్న, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ రమణకుమార్, ఎం.ఎల్ హెచ్.పి లు,ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ సేవా సంస్థ మరో ముందడుగు



కడప, జులై 11, ప్రభాతవార్త:
అన్నపూర్ణ సేవా సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జేఎస్ఓఎస్ ఆర్గనైజేషన్స్ లోని 150 మంది అనాథ పిల్లలకు స్టడీ యూనిఫాం పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా చిన్నచౌకు ఎస్సై ప్రతాప్‌రెడ్డి, రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కలువాయి గోవర్ధన్‌రెడ్డి హాజరై విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ అధ్యక్షుడు చల్లా అమర్‌నాథ్‌రెడ్డి మరియు సంస్థ సభ్యులను అభినందంచారు. సేవే పరమో ధర్మం అనే భావనంతో ముందుకు సాగుతున్న అన్నపూర్ణ సేవా సంస్థ కడప సమాజ సేవలో ఎప్పటికీ అంకిత భావంతో కొనసాగుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



బద్వేలు, జూలై 11, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బద్వేల్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

# ప్రధాన మంత్రి పంటల బీమాకు దరఖాస్తు

## మండల వ్యవసాయాధికారి అరవింద్ నాయక్



పెండ్లిమర్రి, జూలై 11, ప్రభాతవార్త:
మండలంలోని రైతు సోదరులు ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా మరియు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల్లో ప్రీమియం చెల్లించడానికి నమోదు ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయాధికారి అరవింద్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన నోటిఫైడ్ పంటలకు సమీప మీ సేవ మరియు కామన్ సర్వీస్ సెంటర్‌లో బీమా కోసం నమోదు చేసుకోవాలన్నారు. ప్రీమియం చెల్లింపు కోసం రుణ గ్రహీత రైతులు నేరుగా బ్యాంకు ద్వారా చెల్లించాలన్నారు. రుణాలు పొందన రైతులు సమీప మీ సేవా కేంద్రాల్లో చెల్లింపులు చేయాలని సూచించారు. ఆధార్, బ్యాంకు పాస్‌పుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం, రైతు స్వీయ ధ్రువీకరణ పత్రం మరియు ఆధార్ అనుసంధానమైన మొబైల్ వివరాలను జతపరుస్తూ మీ సేవలో నమోదు చేసుకోవాలని రైతులు స్వతహాగా ఎన్‌సీపీఐ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చన్నారు. పీఎంఎఫ్‌బీవై ప్రీమయం చెల్లింపు చివరి తేదీ ఆగస్టు 26 వరకు ఉందని ఖరీఫ్ 2026 వరి మినహా మిగిలిన అన్ని నోటిఫైడ్ పంటలకు జులై 31 వరకు ఉందన్నారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ప్రీమియం చెల్లింపునకు ఆఖరి తేదీలు కట్ ఆఫ్ డేట్స్) అన్ని నోటిఫైడ్ క్రాప్స్ పంటల నమోదు/ప్రీమియం చెల్లింపునకు ఆఖరి తేదీ జులై 15 వరకు మాత్రమే ఉందన్నారు.

## వాట్సాప్ గ్రూపుల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠినచర్యలు

### గ్రూప్ అడ్మిన్‌లకు సిఐ హెచ్చరిక



సిద్ధవటం, జూలై 11 ప్రభాతవార్త
సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో రెచ్చగొట్టే ప్రసంగాలు వివాద స్పదమైన వ్యాఖ్యలు చేస్తే గ్రూప్ అడ్మిన్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ సిద్ధవటం, ఒంటిమిట్ట నందలూరు మండలాల సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో ఒక నెల నుండి వరుసగా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కొంత మంది గ్రూపులుగా విడిపోయి రెచ్చగొట్టే ప్రసంగాలు అసభ్యకరమైన పోస్టింగ్ పెట్టడం పట్ల ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టింగులు చేస్తున్నారని కొన్ని వాట్సాప్ గ్రూప్ లపై పోలీసుల నిఘా ఉంచామని గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# మాధవరంలో నేతన్నలకు ఉచిత వైద్య పరీక్షలు

## డిఎంహెచ్వో రవిబాబు



సిద్ధవటం, జూలై 11 ప్రభాతవార్త
చేనేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స సేవలు అందించారు సిద్ధవటం మండలం లోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం ఉచిత వైద్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కడప, డీఎంహెచ్వో రవిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చేనేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స సేవలు చేసి రక్త నమూనాలు సేకరించామని తెలిపారు రక్తహీనత ఉన్న పేషెంట్లు ఆకుకూరలు, పాలు, గుడ్లు, వంటి పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆరోగ్యపరమైన సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యుని సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య వైద్య సిబ్బంది గురు ప్రసాద్, రమణయ్య భారతి జ్యోతి కళ,తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం జూలై 11ప్రభాతవార్త : మండలంలోని నల్లగుట్ట పల్లి బీసీ కాలనీకి చెందిన దేరంగుల చంద్ర కుమారుడు కిరణ్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం కిరణ్ కుమార్ ఇంటికి వెళ్లి తన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కిరణ్ కుమార్ అతి తక్కువ వయసులోనే గుండెపోటు వచ్చి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి వెంకటరమణ మండల టిడిపి ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు, అయోధ్య పురం పట్టాభిరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి జులై 11 ప్రభాతవార్త 73 మంది అనారోగ్య బాధితులకు 63.00 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన రిలీజ్ చేశారు.తేదీ: 12.07.2026 ఆదివారం రోజు ఉదయం 08:00 గంటలకు రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పంపిణీ చేస్తారని వారు తెలిపారు. కావున అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలియజేశారు.

## ప్రాణహాని ఉందంటూ జిల్లా ఎస్పీకి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి వినతి

### అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడమే కారణమని ఆరోపణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి



పులివెందుల, జూలై 11 , ప్రభాత వార్త నియోజక వర్గంలోని చక్రాయపేట మండలం కుమారకాల్వ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వ నాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మాజి సర్పంచ్ శ్రీధర్ రెడ్డి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జి ఎస్పీ నీ కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఎస్పీకి వివరిస్తూ తనకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. గత ఏడాది కాలంగా చక్రాయపేట మండలంలోని కుమారకాల్వ, మారెళ్లమడక, అద్దాలమర్రి గ్రామాల పరిధిలోని పాపాఘ్ని నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ అధికారులు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు వివరించారు. ఇటీవల అక్రమ మైనింగ్ కారణంగా ఏర్పడిన ఇసుక గుంతల్లో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం, అక్రమ ఇసుక రీచ్‌పై గ్రామస్తుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో జిల్లా కలెక్టర్ ఆ రీచ్‌ను మూసివేశారని పేర్కొన్నారు. దీంతో అక్రమ ఇసుక రవాణా ద్వారా వస్తున్న భారీ ఆదాయం నిలిచిపోయిందనే ఆగ్రహంతో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు తనపై దాడికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపే ఆధారాలను, కొన్ని ఫోన్ సంభాషణల వివరాలను కూడా ఎస్పీకి అందజేసినట్లు తెలిపారు. మండల టీడీపీ నాయకులు మహేశ్వర రెడ్డి, మావి రెడ్డి, వారి అనుచరులు లేదా కిరాయి వ్యక్తులతో తనపై దాడి చేయించేలా కుట్ర జరుగుతోందని, తనపై ఇప్పటికే రెక్కీ కూడా నిర్వహించినట్లు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా, కేసుల నుంచి బీటెక్ రవిని తప్పించేందుకు కూడా ఫోన్ సంభాషణల్లో చర్చ జరిగినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన ప్రాణాలకు ఉన్న ముప్పును పరిగణనలోకి తీసుకుని తక్షణమే భద్రత కల్పించాలని, తనకు ఎలాంటి అపాయం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని శ్రీధర్‌రెడ్డి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మదనపల్లెక్రైం, జూలై 11 ప్రభాతవార్త. పెద్దమండెం మండలంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు, మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దమండెం మండలం సిద్దవరానికి చెందిన రవికుమార్ కుమారుడు కె. మంజునాథ్ (40) సొంతపనిపై బైకులో గుర్రంకొండకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని తురకపల్లి సమీపంలోని ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. మంజునాథ్‌ను స్థానికుల సాయంతో హుటా హుటిన 108 అంబులెన్స్‌లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు అప్పటికే మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని చూసిన భార్య గుండెలవిసేలా విలపించింది. కుటుంబ సభ్యుల రోదనలు ఆస్పత్రి వద్ద మిన్నంటాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగా జ్యేష్ఠ మాస పూజలు ముగింపు



బద్వేలు ,జులై 11, ప్రభాతవార్త బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారిపల్లెలోని స్వయంభు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసంలో నాల్గవ, చివరి శనివారం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక హోమం, అభిషేకం నిర్వహించారు. తదుపరి స్వామి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. జ్యేష్ఠ మాసమంతా స్వామివారికి విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

**20న పెంచలకోనకు పాదయాత్ర..**

లోక కళ్యాణార్థం వచ్చే నెల 20.07.2026న వల్లేరవారిపల్లె స్వయంభు లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం నుంచి పెంచలకోన క్షేత్రం వరకు మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అర్చకులు ప్రకటించారు. ఆషాడ మాసంలో స్వామిని 5 కి.మీ. నడిచి దర్శించుకుంటే కష్టాలు, ఋణబాధలు తొలగిపోతాయని చెప్పారు. సింహాచలంలో ఆషాడ శుద్ధ చతుర్దశిన గిరిప్రదక్షి ణ చేసినట్లే ఇక్కడ కూడా పాదయాత్ర ప్రారంభిస్తున్నామన్నారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు భోజనం, అల్పాహారం, వసతి సౌకర్యాలు కల్పిస్తామని, 1 పంచె, 3 జతల వస్త్రాలు, 2 రగ్గులు మాత్రమే తీసుకురావాలని సూచించారు. తిరుగు ప్రయాణానికి బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. భక్తులంతా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి ఆశీర్వాదం పొందాలని కోరారు. అనంతరం అన్నదాన కైంకర్యం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్లు సవరణలు మిగిలింది రెండు రోజులే

### లక్ష్యం మేరకు డిజిటలైజేషన్ సాధ్యమయ్యేనా..

పీలేరు జూలై 11 ప్రభాతవార్త: ఓటర్ల జాబిత సమగ్ర సవరణ (సర్) జిల్లాలో అస్తవ్యస్తంగా సాగుతోంది. జూన్ 15 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలోని అయిదు నియోజకవర్గాల్లో 12,32,439 మంది ఓటర్లున్నారు. జిల్లావ్యాప్తంగా 99 శాతం మందికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు. వీటిలో 85!! శాతం డిజిటలైజ్డ్ నమోదయింది. ఈ నెల 14వ తేదీలోగా ఓటర్లు చేతికందిన ఫారాలను బీఎల్వోలు సేకరించాల్సి ఉంది. మిగిలిన రోజుల్లో డిజిటలైజేషన్ కావాల్సి న ఉంది.

**సర్వే ఆలస్యానికి కారణాలు ఇవే.**

సర్ 2002 డేటా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఎన్యూమరేషన్ ప్రక్రియ ఆలస్యమవు తోంది. మరికొందరు సచివాలయాల వద్ద కూర్చొని నమోదు చేస్తుండటంతో ఓటర్లుకు అవగాహన లేక తీసుకున్న ఫారాలను భర్తీ చేసి ఇవ్వడం లేదు. హ్యూమన్యుమరేటర్లు ఓటర్ల సవరణ ప్రక్రియలో మూడు పర్యాయాలు ఓటరు ఇంటికి తిరిగి సవరణలు పూర్తి చేయాల్సి ఉంది అలా చేయకుండా సిబ్బంది అందరూ ప్రత్యేక శిబిరాల పేరుతో ఒకచోట కూర్చుని ఈ ప్రక్రియ చేస్తుండడంతో ఓటర్లకు సమాచారం అందడం లేదు ఫలితంగా ఈ ప్రక్రియ ఆలస్యం అవుతుంది 2002లో ఓటు వేసినా ప్రస్తుతం పొందుపరచని జాబితాల్లో పేర్లు కనిపించడం లేదు. మరికొందరి అమ్మ, "నాన్న, అవ్వ, తాతల పేర్లు కూడా కనిపించకపోవడంతో గణన పత్రాలు ఇచ్చేందుకు సందేహం వ్యక్తం చేస్తున్నారు

**ఎదురవుతున్న సమస్యలివి**

గణన పత్రాలతో పాటు, చాలా మంది పాత ఫొటోలు ఇస్తున్నారు. తల్లి దండ్రుల వివరాలు నమోదు చేయడం లేదు. 2002లో ఓటు హక్కు ఉన్నా



బిఎల్‌వోలు ఫారాలను ఎలా నింపాలి ప్రజలకు తెలియజేస్తున్న దృశ్యం

ప్రస్తుతం సర్ జారీ చేసిన 2002 జాబితాల్లో పేర్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత జాబితాల్లో ఇంటి నంబర్లు కరెక్టుగా ఉండగా అందులో ఓటర్లు లేదా తల్లిదండ్రుల పేర్లు తప్పులు న్నాయి. దీంతో గణన పత్రాల్లో ఏ విధంగా నమోదు చేయాలో అర్థం కాక అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వకుండా ఓటర్లను సచివాలయాల పిలుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వలస వెళ్లిన వారికి సమాచారం ఇస్తుం దగా పట్టణ పరిధిలో వలస వెళ్లిన వారి వివ రాలు, అద్దె ఇంట్లో ఉంటూ మరో ప్రాంతానికి వెళ్లిన వారి చిరునామాలు, సమా చారం అందడం లేదు. ప్రస్తుతం 99శాతం ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ వోలు పంపిణీ చేశారు. వీటిని ఇంటింటికీ వెళ్లి అవగాహన లేని వారి ఓట్లను పరిశీలించి, ఫారాలు ఏవిధంగా నమోదు చేయాలనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు.

## రోడ్ల నిర్మాణ నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిరూపిస్తావా రాచమల్లు?

### మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త తాము రోడ్ల నిర్మాణంలో నాన్యత లోపాలు ఉన్నట్లు నిరూపిస్తావా రాచమల్లు అని రాజుపాలెం మాజీ జెడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి శనివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే తనయుడు నంద్యాల కొండారెడ్డికి ఒకవైపు 30 శాతం వాటాదారుడు అంటూనే మరోవైపు బినామీ అంటూ రాచమల్లు మాట్లాడటం చూస్తుంటే ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని విమర్శించారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యక్తిగత అసూయతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మైదుకూరు రోడ్డు నిర్మాణ నాణ్యతపై ఎవరైనా ఫిర్యాదు చేసి నిరూపిస్తే చర్యలు తీసుకోవచ్చని, అవసరమైతే బ్లాక్‌లిస్టులో పెట్టుకోవచ్చని మహేశ్వర్ రెడ్డి అన్నారు. 15 ఏళ్ల తర్వాత కూడా ఆ రోడ్డు నాణ్యతను పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాను రూ.150 కోట్ల పనులు చేశానని, అప్పట్లో 4.5 శాతం ఎక్సెస్‌తో పనులు జరిగాయని, వాటిని అప్పటి ప్రభుత్వం ఎలా ఆమోదించిందో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు అదే అంశంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. తాను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వర్గీయుడినని, తనపై వ్యక్తిగతంగా అసూయతోనే రాచమల్లు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డితో రోడ్డు ఎందుకు మంజూరు చేశారని అధికారులకు ఫిర్యాదు చేయడం అభివృద్ధిని అడ్డుకునే చర్యగా అభివర్ణించారు. ప్రాంత అభివృద్ధిని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని, రోడ్డు నిర్మాణ సమయంలో వ్యాపారులకు కొంత ఇబ్బంది కలిగినా దీర్ఘకాలంలో వారికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రాచమల్లు ఎన్ని ఆరోపణలు చేసినా అభివృద్ధి పనులు ఆగవని, గత ప్రభుత్వంలో ఏ ఒక్క రోడ్డును ఇలాంటి స్థాయిలో అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అనేక తారు రోడ్లు సిమెంట్ రోడ్లు విరివిగా వేశామన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు కొండారెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్లకీ సేవలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు





బద్వేల్ అర్బన్ జూలై 11 ప్రభాతవార్త : బద్వేల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ ౖ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మో త్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని ఆలయ ఆలయ ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, సెక్రెటరీ అంకయ్య, గౌరవ అధ్యక్షులు త్రివిక్రమ్ సింగ్ మరియు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయ ఆవరణల అర్చకులు సుదర్శన సోమశేఖర్ స్వామి అర్చక బృందం నేతృత్వంలో శాస్త్రోక్తంగా చతుర్థనార్చన, లక్ష్మీ ౖ హయగ్రీవ హోమం,వేద స్వస్తి, నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పూలతో అలంకరించిన పల్లకీలో కొలువుతీర్చి గజమాలలతో అలంకరించి మంగళవాయిద్యాలతో బద్వేల్ పట్టణ పురవీధుల్లో విహరింపజేశారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారికి టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులను శ్రీవారు కటాక్షి ం చారు. స్వామివారి పల్లకి సేవలో పలువురు భక్తులు మంచినీరు వారు పోసి అడుగడుగున భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకు న్నారు, ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, కుప్పం సుధాకర్, మాలేపాటి సుధాకర్, వల్లం కొండు రాఘ వేంద్ర, అనిత్, బచ్చు సందీప్, దిండుకుర్తి చరణ్, మురళి, ప్రైవేట్ సర్వే పెం చలయ్య, మలే పెంచల్ రెడ్డి, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, నిమ్మకాయల శివారెడ్డి, గంగిరెడ్డి, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, చీదెళ్ళ రమణయ్య, సిద్దయ్య, లేబాకు సుబ్బరాయుడు, పరిటాల వెంకటేశ్వర్లు, దాసా సతీష్,తో పాటు పలువురు

# సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

- వాచ్‌మెన్లు, స్వీపర్లు లేక నిర్వహణ అస్తవ్యస్తం
- కోచ్‌ల కొరతతో ఇన్‌చార్జిపైనే అదనపు భారం
- మరమ్మతులు లేక దెబ్బతింటున్న బ్యాడ్మింటన్ కోర్టు మ్యాట్
- ఆకతాయిల అడ్డాగా మారుతున్న క్రీడా ప్రాంగణం
- శాప్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్




వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నందు ఉన్న ఇండోర్ స్టేడియం

పులివెందుల, జూలై 11 , ప్రభాత వార్త : పులివెందులలోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సిబ్బంది కొరతతో నిర్వహణ పరంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని క్రీడాకారులు, వాకర్లు, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాచ్‌మెన్లు, స్వీపర్లు వంటి కనీస సిబ్బంది కూడా లేకపోవడంతో క్రీడా ప్రాంగణం అపరిశుభ్రంగా మారిందని వారు చెబుతున్నారు. వాచ్‌మన్ లేకపోవడంతో క్రీడా మైదానం చుట్టూ ఉన్న గేట్లు మూసివేయబడుతున్నాయని, దీంతో ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో హాకీ టర్ఫ్ మైదానం, క్రీడాకారుల వసతిగృహం, ఇండోర్ స్టేడియం, షూటింగ్ రేంజ్, వాలీబాల్ కోర్టులు తదితర క్రీడా సదుపాయాలు ఉన్నప్పటికీ, తగిన సిబ్బంది లేక నిర్వహణ పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఇండోర్ స్టేడియంలో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో చిన్నారులు బ్యాడ్మింటన్ శిక్షణ కోసం వస్తున్నప్పటికీ, ప్రత్యేక కోచ్ లేకపోవడంతో ఇన్‌చార్జి కోచ్‌గానే శిక్షణ అందించాల్సి న పరిస్థితి ఏర్పడిందని సమాచారం. అదేవిధంగా, బ్యాడ్మింటన్ కోర్టులోని మ్యాట్ చెదల బారిన పడి దెబ్బతింటున్న ప్పటికీ, మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు కావడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేయగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ, నిరక్ష ్యం కొనసాగితే భవిష్యత్తులో లక్షల రూపాయల వ్యయం చేయాల్సి వస్తుందని క్రీడా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. మరోవైపు, పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది ఆకతాయిలు క్రీడా ప్రాంగణాన్ని మద్యం సేవించే ప్రదేశంగా ఉపయోగిస్తు న్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మద్యం ప్రియులు మైదానంలో ఉన్న గడ్డికి అగ్గి పెట్టడంతో మైదానంలో ఉన్న కోట్ల విలువ చేసే తర్ఫ్ కోర్టు కూడా అగ్ని ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది. వెంటనే భద్రతా సిబ్బందిని నియమించి, క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టకపోతే క్రీడా మైదానం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డీఎస్‌ఏ, శాప్ అధికారులు స్పందించి తగిన సిబ్బందిని నియమించడం, దెబ్బతింటున్న క్రీడా సదుపాయాలకు మరమ్మతులు చేపట్టడం, భద్రతా చర్యలను బలోపేతం చేయాలని పులివెందుల పట్టణ ప్రజలు, క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



వాచ్మెన్ లేక మూసి ఉన్న గేట్



ఆకతాయిలు అగ్గిపెట్టడంతో కాలిపోయిన మైదానంలోని చెట్లు



మద్యం ప్రియులకు అడ్డాగా మారిన క్రీడా మైదానం

## సర్ ప్రక్రియలో అర్హులందరూ మ్యాపింగ్ చేసుకోండి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



సర్ ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త : సర్ ప్రక్రియలో అర్హులైన వారందరూ ఓటరు మ్యాపింగ్‌లో పాల్గొనాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించారు. శనివారం పట్టణంలో చేపడుతున్న సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుభాష్‌రోడ్డు, కొత్తఇండ్లు, అప్పారావుతోట, కురవంక, రెడ్డీస్‌కాలనీ, నీరుగట్టువారిపల్లె, రామిరెడ్డిలేవుట్, రాంనగర్ పార్కు సచివాలయాల్లో నిర్వహిస్తున్న సర్ ఓటరు లిస్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహశీల్దార్ మాధవిలు తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ప్రక్రియకు ఇక గడువు మూడురోజులే ఉందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 23మంది లబ్దిదారులకు రూ.12.50లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి కింది ఎమ్మెల్యేచెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం బిల్లులు సమర్పించుకొన్న లబ్దిదారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదవారికి సిఎం సహాయనిధి ఓ వరంలా మారిందన్నారు.

## పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల పరిస్థితి ఏమిటి?

### ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి




వేంపల్లె, జూలై 11, ప్రభాతవార్త కడప ప్రభుత్వ వైద్య కళాశాల 75, నెల్లూరు వైద్య కళాశాలకు 25 ఎంబిబిఎస్ సీట్లకు పెంచుతూ ఎన్ఎంసి అనుమతి ఇవ్వడంపై ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అయితే పులివెందుల, ఆదోని, మదనపల్లి, పెనుగొండ, మార్కాపురం, బాపట్ల, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాలల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. వైద్య కళాశాలల్లో అసంపూర్తిగా ఉన్న మౌలిక వసతులు పూర్తి చేసి, సిబ్బందిని నియమించి ఎన్ఎంసి తో మాట్లాడి 2026 27 విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించే విధంగా చంద్రబాబు ప్రభుత్వం కృషి చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, అమర్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్ 2026 విధుల్లో నిరక్ష్యం.. బూత్ స్థాయి అధికారి సస్పెన్షన్

బద్వేల్, జూలై 11, ప్రభాతవార్త : భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్2026 కార్యక్రమంలో విధుల పట్ల నిరక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. 124బద్వేల్ (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి జి. గుర్రప్ప సర్ 2026 కార్యక్రమంలో నిరక్ష్యం ప్రదర్శించినట్లు అధికారులు గుర్తించారు. ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయించడం, బూత్ లెవెల్ యాప్‌లో వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించలేదని తెలిపారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడంతో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఆయనను బూత్ స్థాయి అధికారి విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఓటర్ నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) బద్వేల్ మాట్లాడుతూ కార్యక్రమంలో విధుల పట్ల నిరక్ష్యం వహించే ఏ బూత్ స్థాయి అధికారిపైనా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పుట్టా పోలమ్మకు ప్రముఖుల ఘన నివాళి

### ఎమ్మెల్యే పుట్టా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



మైదుకూరు, జులై 11, ప్రభాతవార్త: మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాతృమూర్తి దివంగత పుట్టా పోలమ్మ పార్థివదేహానికి ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు పెద్దఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కమలాపురం టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ నాయకుడు సి.ఎం. సురేష్ నాయుడు, సీనియర్ నాయకుడు లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి, మైదుకూరు నియోజకవర్గం నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దివంగత శ్రీమతి పుట్టా పోలమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

